# 4. గురు పాదుకా పూజ ప్రయోగము

శాస్త్రాలననుసరించి మార్గశిరమాసంలో శుక్లపక్షం నుండి రెండవ రోజును 'గురుపాదుకా' ఉత్సవంగా జరుపుకుంటున్నాము. సాధకుని మరియు శిష్యుని జీవితంలో "గురుపాదుకా" ఉత్సవానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. శిష్యుడు పూర్తి శ్రద్ధాభక్తులతో, సమర్పణభావంతో గురుపాదుకా ఉత్సవాన్ని జరుపుకుంటాడు.

**గురుపాదుకా -**

గురువుగారి పాదుకలు సాక్షాత్తూ గురుమయమైనవి ఎందుకనగా

పృధివ్యా యాని తీర్థాని తాని తీర్థాని సాగరే
సాగరే సర్వ తీర్థానాం గురుస్య దక్షిణెపదె ॥

గురుపాదోదకం శిరస్సున ధరించినట్లయితే, అన్ని పుణ్యతీర్థాలలో స్నానమాచరించిన ఫలితం లభిస్తుంది. అందుచేతనే గురుపాదుకలు సాక్షాత్తూ గురు స్వరూపంగా చెప్పబడుతాయి. గురు పాదుకలు ఉన్నట్లయితే గురువే స్వయంగా ఉపస్థితులై యున్నారని భావించవచ్చు. గురుపాదుకాస్తవనము వాస్తవానికి గురుస్తవనమే ఇందువలనే భరత ఖండంలో గురుపూర్ణిమకు ఎంత ప్రాధాన్యతో ఉన్నదో దానిని మించిన ప్రాధాన్యత "గురు పాదుకా దివస్" కి ఉన్నది.

శివుడు పార్వతితో గురుపాదుకాపూజ చేసిన సాధకునికి పదహారు కళలూ స్వయంగా వికసితమవుతాయని చెప్పారు. ఆ పదహారు కళలూ ఏవనగా-

1. మూలాధారము 2. స్వాధిష్ఠానము 3. మణిపూరము 4. అనాహతము 5. విశుద్ధ 6. ఆజ్ఞా 7. బిందు 8. కళాపదము 9. నిర్వాధికా 10. అర్ధచంద్ర 11. నాద 12. నాదాంత 13. శక్తి 14. వ్యాపికా 15. సమనా 16. ఉన్మనా



Scanned with CamScanner

ఈ పదహారు కళలూ వికసితమై కుండలనీ జాగృతమై ఊర్ధ్వగామియైనప్పుడు సాధకుడుకి స్వయంగానే "ఖేచరీ ముద్రా" ప్రారంభమవుతుంది.

శిష్యుడు "గురుపాదుకలు" ప్రాప్తించుకొని, వాటిని పూజా స్థానంలో భక్తి శ్రద్ధలతో స్థాపించవలెను. ఆ పాదుకలను సాక్షాత్తు గరుస్వరూపంగా భావించవలెను. సాధకుడు "గురుపాదుకా దివస్" రోజున పూర్ణ శ్రద్ధతో, స్నానమాచరించి తెల్లని వస్త్రాలు ధరించి, ఉత్తరాభిముఖుడై, ఆసనం వేసుకొని పీటపై పసుపు వస్త్రాన్ని పరచి దానిపై గురుపాదుకలను స్థాపించవలెను. సంబంధిత పూజా సామాగ్రిని దానిపై ఉంచి, భార్యతోసహా గురుపాదుకా పూజను ఆరంభించవలెను.

## పాదుకా చింతన

సాధకుడు మరియ శిష్యులు తమ చేతులను గురువుగారి పాదుకలపై ఉంచి ఈ క్రింది విధంగా ఉచ్చరించవలెను.

ఓం గురుభ్యోనమః ఓం పరమ గురుభ్యోనమః ఓం పరాత్పర గురుభ్యోనమః, ఓం పరమేష్టి గురుభ్యోనమః, ఓం గణపతయే నమః ఓం మూల ప్రకృత్యైనమః, ఓం మండూకాయ నమః, ఓం మూలాధారాయై నమః, ఓం కాలాగ్ని రుద్రాయ నమః, ఓం కూర్మాయ నమః ఓం ఆధార శక్తయే నమః, ఓం ఆనందాయ నమః, ఓం అనంతాయ నమః ఓం పృథ్వివ్యై నమః, ఓం సుధార్ణవాయ నమః, ఓం మణి ద్వీపాయ నమః ఓం కల్పవృక్షాయ నమః ఓం చింతామణి గృహాయ నమః ఓం హేమ పీఠాయ నమః

తదనంతరము సాధకుడు తన కుడివైపు ఒక బియ్యపు కుప్పను ఉంచి దానిపై గుండ్రని సుపారిని ఉంచి దానిని భైరవునిగా భావించి



Scanned with CamScanner

సంక్షిప్త పూజ చేయవలెను. దాని వలన సాధనలో ఏ విధమైన ఆటంకము కలుగదు. పూజ అయిన తర్వాత భైరవుని ఎదుట చేతులు జోడించి ఈ క్రింది విధముగా ఉచ్ఛరించవలెను.

తీక్ష్ణదంష్ట్ర మహాకాయ కల్పాంతె దహనోపమ్
భైరవాయ నమస్తుభ్యం అనుజ్ఞా దాతుమర్హసి ॥

తదనంతరము దిశా దిగ్బంధం గావించి ఆసన పూజ చేయవలెను.

**ఆసనపూజ**

తదనంతరము ఆసనం క్రింద కుంకుమతో త్రికోణంను చిత్రించ వలెను. ఆసనంపై నీటిని చిలకరిస్తూ ఈ క్రింది మంత్రాన్ని జపించవలెను.

ఓం క్షేత్రపాలాయ నమః। ఓం పృథ్వీత్యాసన-మంత్రస్య మేరుపృష్ట ఋషిః । సుతలం ఛందః । కూర్మో దేవతా । ఆసనే వినియోగః ।

ఓం పృథ్వి త్వయా ధృతా లోకా దేవి త్వం విష్ణునా ధృతా ।
త్వం చ ధారయ మాం దేవి పవిత్రం కురుచాసనమ్.

తదనంతరము ఈ క్రింది మంత్రాన్ని ఉచ్ఛరిస్తూ ఆసనంపై కుంకుమ పువ్వుతో ఐదు బిందువులను పెట్టవలెను. దానితో ఆసనసిద్ధి అవుతుంది.

ఓం పృథ్వ్యై నమః ఓం అనంతాయ నమః ఓం కూర్మాయ నమః ఓం విమలాయ నమః ఓం యోగ పీఠాయ నమః

తదనంతరము పాదుకలకు ఎదురుగా ఐదు బియ్యపు కుప్పలను ఏర్పరిచి వాటిపై గుండ్రటి సుపారీలను ఉంచి కుంకుమ పువ్వుతో అలంకరించి ఈ క్రింది మంత్రమును ఉచ్ఛరించవలెను.



Scanned with CamScanner

ఓం గుం గురుభ్యోనమః, ఓం పం పరమ గురుభ్యో నమః,
ఓం పం పరాత్పర గురుభ్యో నమః, ఓం పం పరమేష్ఠి
గురుభ్యో నమః, ఓం పం పరాపర గురుభ్యో నమః

## శరీర గురుస్థాపన ప్రయోగము

తదనంతరము కుడిచేతితో సర్వాంగాలను స్పృశించి గురువును తన శరీరంలోకి ఆవాహన చేసుకొనవలెను.

ఓం కూర్మాయ నమః, ఓం వైరాగ్యాయ నమః, ఓం ఆధార శక్తయే నమః, ఓం అనైశ్వర్యాయ నమః, ఓం పృథివ్యై నమః, ఓం అనంతాయ నమః, ఓం ధర్మాయ నమః ఓం సర్వతత్వాత్మకాయ నమః, ఓం జ్ఞానాయ నమః, ఓం ఆనందకంద కందాయ నమః, ఓం సవిత్రాలాయ నమః, ఓం ఐశ్వర్యాయ నమః, ఓం వికారమయకేశరేభ్యో నమః, ఓం ప్రకృతమయపత్రేభ్యో నమః, ఓం పంచాశర్ణబీజాఢ్య కర్ణికాయై నమః.

ఈ విధంగా గురువుని శరీరంలో స్థాపించి తన శరీరమునకు సంక్షిప్తపూజ చేయవలెను. శిరస్సుపై జలమును చిలకరించి శిరస్సు మధ్య కుంకుమపువ్వుతో బొట్టుపెట్టవలెను. హృదయముపై కుంకుమపువ్వు లేపనము పూయవలెను. శరీరములోని ప్రతి రోమములోను గురువును స్థాపించాననే అనుభూతిని పొందవలెను. ఈ విధంగా చేయుట ద్వారా కుండలిని జాగృతమవుతుంది.

తదనంతరము పాదుకలకు కుడివైపు పీటపై కలశాన్ని స్థాపించి, కలశానికి నాలుగు వైపులా కుంకుమపువ్వుతో అలంకరించి, ఈ నిమ్న మంత్రమును పఠించవలెను.

ఓం పూర్వే ఋగ్వేదాయ నమః ఓం ఉత్తరే యజుర్వేదాయ నమః ఓం పశ్చిమే అథర్వ వేదాయ నమః ఓం దక్షిణే సామవేదాయ నమః



Scanned with CamScanner

ఈ విధంగా కలశంలో నాలుగు వేదాలను స్థాపించి సంక్షిప్త పూజ చేయవలెను. కలశం వద్ద శంఖాన్ని స్థాపించి పూజించవలెను. శంఖం వద్ద ఘంటను స్థాపించి పూజిస్తూ, ఈ క్రింది మంత్రమును ఉచ్చరించవలెను.

**ఆగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసామ్ ।**
**ఘంటానాదం ప్రకుర్వీత పశ్చాద్ ఘంటా ప్రపూజయెత్ ॥**

తదనంతరము కలశానికి ముందు పన్నెండు బియ్యపు కుప్పలను ఏర్పరచి, ప్రతి కుప్పపై ఒక్కొక్క సుపారిని ఉంచి ఈ క్రింది దేవతలను స్థాపించవలెను.

1. ఓం కాలాగ్ని రుద్రాయ నమః 2. ఓం కూర్మాయై నమః 3. ఓం పృథివ్యై నమః 4. ఓం ధర్మాయ నమః 5. ఓం జ్ఞానాయ నమః 6. ఓం వైరాగ్యాయ నమః 7. ఓం ఐశ్వర్యాయ నమః 8. ఓం రాగ్యాయ నమః 9. ఓం అనంతాయ నమః 10. ఓం సర్వతత్వాత్మకాయ నమః 11. ఓం ఆనందమయకందాయ నమః 12. ఓం ప్రకృతిమయ పత్రేభ్యో నమః

## పాదుకల వినియోగము

ఓం అస్య శ్రీ పాదుకా మంత్రస్య దక్షిణామూర్తి ఋషిః గాయిత్రీ ఛందః శ్రీ గురు దేవతా ప్రీత్యర్థే జపే వినియోగః.

తదనంతరము పాదుకలలో గురుప్రాణ ప్రతిష్ట చేస్తూ క్రింది మంత్రాన్ని ఉచ్చరించవలెను.

## పాదుకా గురుమంత్రము

ఓం ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః హంసః శివః సోహం హంసః స్వరూప నిరూపణహేతవే శ్రీ గురువే నమః

తదనంతరము సాధకుడు న్యాసము చేయవలెను.



Scanned with CamScanner

## కరన్యాసము

ఓం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం హ్రీం తర్జనీభ్యాం నమః
ఓం హ్రూం మధ్యమాభ్యాం నమః
ఓం హ్రైం అనామికాభ్యాం నమః
ఓం హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః
ఓం హ్రః కరతలకర పృష్ఠాభ్యాం నమః

## హృదయన్యాసము

ఓం హ్రాం హృదయాయ నమః
ఓం హ్రీం శిరసేస్వాహా
ఓం హ్రూం కవచాయ హుం
ఓం హ్రైం నేత్రత్రయాయ వౌషట్
ఓం హ్రౌం శిఖాయై వషట్
ఓం హ్రః అస్త్రాయ ఫట్

తదనంతరము గురువును ధ్యాన్నించవలెను.
మహా-రోగే మహోత్పాతె మహాదేవీ మహామయె
మహా-పది మహా-పాపె స్మృతా రక్షతి పాదుకా ॥
తేనాధీనం స్మృతం జ్ఞానం పుష్పం పత్తం చ పూజితం
జిహ్వాయాం వసంతె యస్య శ్రీ పరా-పాదుకా-స్మృతిః ॥
భోగ భోగార్థినా బ్రహ్మ-విష్ణవీ-పద కాంక్షిణామ్
భక్తి రేవ గురౌ దేవి "నాన్యః పంథా" ఇతి శృతిః

తదనంతరం రెండు వేరు పాత్రలలో పరమ గురువు మరియు పరమేష్ఠి గురువును స్థాపించవలెను. స్థాపనలో పాత్రలలో బియ్యపు కుప్పలను పెట్టి వాటి మీద సుపారీని వుంచి వాటిని పరమ గురువుగా



Scanned with CamScanner

మరియు పరమేష్ఠి గురువుగా భావించాలి. తరువాత పైన చెప్పిన విధంగానే న్యాసము చేసి ధ్యానము చేయవలెను.

**పరమ గురుధ్యానము :**

గురుభక్తి - విహీనస్య తపోవిద్యా కుల వ్రతమ్ ।
సర్వ నశ్యంతి తత్రైవ భూషణ లోక రంజనమ్ ॥
గురూ భవత్యగ్నినా సమ్యగ్ దగ్ధ్వా సర్వ-గతిదంసః
శ్వపచో పి పరైః పూజ్యో న విద్వానపి నాస్తికః ॥

**పరమేష్ఠి గురు ధ్యానము**

గురూ : పితా గురూర్మాతా గురూర్దేవో గురూర్గతి ।
శివే రుష్టో గురూస్త్రాతా గురౌ రుష్టే న కశ్చన్ ॥

**పాదుకా లయ పూజా**

దీని తరువాత సాధకుడు పాదుకా లయపూజను చేయవలెను. ఎదురుగా వున్న పాదుకల మీద కుంకుమతో త్రికోణము వేయాలి మరియు సూర్య - ద్వాదశ కళలలో ఆరు కళలను వామ పాదుక మీద, తరువాత ఆరు కళలను దక్షిణ పాదుక మీద స్థాపించాలి.

**వామ పాదుకా కళా స్థాపన**

1. ఓం తపిన్యై నమః 2. ఓం తాపిన్యై నమః 3. ఓం జ్వాలిన్యై నమః 4. ఓం రుచ్యై నమః 5. ఓం సూక్ష్మాయై నమః 6. ఓం భోగిన్యై నమః

**దక్షిణ పాదుకా కళా స్థాపన**

1. ఓం విశ్వాయై నమః 2. ఓం ధూమ్రాయై నమః 3. ఓం మరీచ్యై నమః 4. ఓం బోధిన్యై నమః 5. ఓం ధారిణ్యై నమః 6. ఓం క్షమాయై నమః



Scanned with CamScanner

ఈ కళలను స్థాపించుట వల్ల రెండు పాదుకులలోనూ సూర్య మండలము స్థాపితము అవుతుంది. తరువాత రెండు పాదుకల మీద కలశము లోని జలమును చల్లుతూ క్రింద ఇచ్చిన పదహారు చంద్ర కళలను స్థాపన చేయవలెను. దీని వల్ల ఈ పాదుకలలో చంద్ర కళలతో పాటుగా అమృత తత్వము స్థాపనమౌతుంది.

1. ఓం అమృతాయై నమః 2. ఓం మానదాయై నమః 3. ఓం పూషాయై నమః 4. ఓం తుష్టయై నమః 5. ఓం పుష్టయై నమః 6. ఓం రత్యై నమః 7. ఓం ధృత్యై నమః 8. ఓం శశిన్యై నమః 9. ఓం చండికాయై నమః 10. ఓం కాల్యై నమః 11. ఓం జ్యోత్స్నాయై నమః 12. ఓం శ్రియై నమః 13. ఓం ప్రీత్యై నమః 14. ఓం అంగదాయై నమః 15. ఓం పూర్ణాయై నమః 16. ఓం పూర్ణామృతాయై నమః

ఈ విధంగా చేసిన తరువాత, ఎడమ చేతిలో కుంకుమపువ్వుతో బియ్యమును కలిపి, కుడి చేతితో కొద్ది కొద్దిగా రెండు పాదుకలపైన వేస్తూ క్రింద విధంగా ఉచ్ఛరించాలి.

1. మధ్యే శ్రీ కృష్ణ ఆవాహయామి స్థాపయామి నమః 2. దక్షిణే వాసుదేవం ఆవాహయామి స్థాపయామి నమః 3. పశ్చిమే అనిరుద్ధాయ ఆవాహయామి స్థాపయామి నమః 4. పూర్వే వైశంపాయనాయ ఆవాహయామి స్థాపయామి నమః 5. ఉత్తరే జైమిన్యై ఆవాహయామి స్థాపయామి నమః.

దీని తరువాత పాదుకల పాత్రను తన శిరస్సు మీద వుంచి క్రింది ప్రకారముగా ఉచ్ఛరించవలెను.



Scanned with CamScanner

1. ఓం శ్రీ శంకరాచార్యాయ నమః ఆవాహయామి స్థాపయామి

2. ఓం విశ్వరూపాచార్యాయ నమః ఆవాహయామి స్థాపయామి

3. ఓం పద్మాపాదాచార్యాయ నమః ఆవాహయామి స్థాపయామి

4. ఓం హస్తామలకాచార్యాయ నమః ఆవాహయామి స్థాపయామి

5. ఓం త్రోటకాచార్యాయ నమః ఆవాహయామి స్థాపయామి

6. ఓం దత్తాత్రేయాయ నమః ఆవాహయామి స్థాపయామి

7. ఓం జీవన ముక్తాయ నమః ఆవాహయామి స్థాపయామి

8. ఓం నారదం వామదేవం కపిలం ఆవాహయామి స్థాపయామి.

తదనంతరము పాదుకలపై పుష్పములను సమర్పిస్తూ ఈ క్రింది మంత్రములను ఉచ్ఛరించవలెను.

ఓం గురవే నమః ఆవాహయామి స్థాపయామి

ఓం పరమ గురవే నమః ఆవాహయామి స్థాపయామి

ఓం పరాత్పర గురవే నమః ఆవాహయామి స్థాపయామి

ఓం పరమేష్ఠి గురవే నమః ఆవాహయామి స్థాపయామి

ఓం పరమ గురవే నమః ఆవాహయామి స్థాపయామి

తదనంతరము చేతులలో పుష్పములు, అక్షింతలు, కుంకుమ, పుష్పమాల తీసుకొని పాదములపై సమర్పిస్తూ ఈ క్రింది మంత్రములను ఉచ్ఛరించవలెను.

1. ఓం సర్వ శాస్త్రార్థతత్త్వజ్ఞం నిఖిలేశ్వరానందాయ ఆవాహయామి స్థాపయామి.

2. ఓం పరమానందరూపేణ స్వామి సచ్చిదానంద ఆవాహయామి స్థాపయామి

3. ఓం బ్రహ్మణ్య రూపేణ వేదవ్యాసాయ ఆవాహయామి స్థాపయామి

4. ఓం పూర్ణత్వ ప్రదాయ చతుర్ముఖ బ్రహ్మ ఆవాహయామి స్థాపయామి



Scanned with CamScanner

## సూక్ష్మ గురుతత్వ మంత్రము

అత్యంత గోపనీయము మరియు దుర్లభమై బ్రహ్మాండమంతయూ వ్యాపించియున్న గురుమంత్రంలోని ఆ ద్వాదశ వర్ణములు ఈ బ్రహ్మాండంలో విచరణ చేస్తున్న గురువులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. అత్యంత పవిత్రమైన ఆ గురుమంత్రమును సాధకుడు స్ఫటికమాలతో నాలుగు మాలలు చేయవలెను.

॥ స హ ఖ్ఫ్రేం హ స క్ష మ ల వ ర యూమ్ ॥

దీనిలో మొదటి పన్నెండు అక్షరములు ద్వాదశ వర్ణములు, అంతిమ 'మ్' వాగ్భవ బీజము. ఈ విధమైన ద్వాదశ వర్ణములను కలిగిన ఈ గురుమంత్రము కుండలినిని జాగృతం చేయడానికి ఎంతో దోహదపడుతుంది. ఏ సాధకులైతే పాదుకాపూజ చేసి పైన చెప్పిన గురు మంత్రాన్ని జపిస్తారో, వారికి నిశ్చయంగానే కుండలిని మరియు సహస్రారము జాగృతమవుతుంది. ఇది ప్రామాణికవచనము.

దీని తర్వాత "గురు పాదుకా పంచకము" ను పఠించవలెను.



Scanned with CamScanner